సభా స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి మల్లారెడ్డి, బీఆర్ఎస్ నేతలు

18న మేడ్చల్‌లో సీఎం కేసీఆర్ సభ

స్థలాన్ని పరిశీలించిన మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్, అక్టోబర్ 10 : మేడ్చల్‌లో ఈ నెల 18న సీఎం కేసీఆర్ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. నియోజకవర్గ స్థాయిలో భారీగా నిర్వహించనున్న బహిరంగ సభకు మంత్రి మల్లారెడ్డి బీఆర్ఎస్ నేతలతో కలిసి మంగళవారం స్థలాన్ని పరిశీలించారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సీఎంఆర్ కళాశాల మైదానం, మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని అత్వెల్లి, హైదరాబాద్–మేడ్చల్ రహదారిలో కొంపల్లి వంతెనకు సమీపంలో కుడివైపున ఉన్న ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. ఈ మూడు స్థలాల్లో కొంపల్లి వంతెనకు సమీపంలో ఉన్న ఖాళీ స్థలాన్ని ఖరారు చేసినట్టు సమాచారం. 44వ నంబర్ జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఈ మైదానం సభకు అన్ని విధాలుగా అనుకూలంగా ఉందని నిర్ణయించారు. బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు సీఎం కేసీఆర్ సభ కీలకం కావడంతో సభను విజయవంతంగా నిర్వహించేందుకు మంత్రి మల్లారెడ్డి, బీఆర్ఎస్ నేతలు ముమ్మరంగా ఏర్పాట్లు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చామకూర మహేందర్ రెడ్డి, మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మర్రి నర్సింహా రెడ్డి, శేఖర్ గౌడ్, రామస్వామి, దయానంద్ యాదవ్, రాజమల్లారెడ్డి, భాగ్యారెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన మల్కాజిగిరి నియోజకవర్గం నాయకులు

బీఆర్ఎస్ విజయం ఖాయం

మల్కాజిగిరి, అక్టోబర్ 10: ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని కంటోన్మెంట్, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం మల్కాజిగిరి నియోజకవర్గ నాయకులు మంత్రి కేటీఆర్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో అనుకున్నంత అభివృద్ధి జరగలేదన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే నియోజకవర్గానికి ప్రభుత్వం నుంచి తీసుకురావాల్సిన రూ.6 కోట్ల నిధులను తేలేదని ఆయన ఆరోపించారు. పార్టీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌తోనే ఉన్నారని తెలిపారు. ఇప్పటికే మల్కాజిగిరి, అల్వాల్ సర్కిల్స్‌లో ఆత్మీయ సమావేశాలు నిర్వహించామన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిని గెలిపించి సీఎం కేసీఆర్‌కు బహుమతిగా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, సునీతారాము యాదవ్, మీనాఉపేందర్ రెడ్డి, శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితా కిశోర్, జ్యోతిగౌడ్, అనిల్‌కిశోర్, రాముయాదవ్, ఉపేందర్ రెడ్డి, అమీనుద్దీన్, శ్రీనివాస్‌గౌడ్, రవీందర్, సిద్ధిరాములు, రాజేశ్ కన్న పాల్గొన్నారు.

నర్సింగ్ సిబ్బంది హోదా పెంచడంపై హర్షం వ్యక్తం చేస్తూ నిమ్స్ నర్సింగ్ యూనియన్ నాయకురాలు ఆశాలత ఆధ్వర్యంలో సిబ్బంది మంత్రి హరీశ్ రావును మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. -ఖైరతాబాద్

బొనాంజాతో ముందే వచ్చిన దసరా

మొదటి ఐదుగురు 'లక్కీ' విజేతల ఎంపిక

నమస్తే తెలంగాణ-తెలంగాణ టుడే ఆధ్వర్యంలో దసరా బొనాంజా డ్రా

'నమస్తే'తో సంతోషాన్ని పంచుకున్న విజేతలు

హిమాయత్‌నగర్‌లోని లక్ష్మి నిస్సాన్ షోరూంలో లక్కీ డ్రా తీస్తున్న ఏపీ, తెలంగాణ నిస్సాన్ ఏరియా సేల్స్ మేనేజర్ అశోక్ కుమార్ రెడ్డి, సేల్స్‌మెన్ రమేశ్ రెడ్డి, నమస్తే తెలంగాణ అడ్వర్‌టైజ్‌మెంట్ ఏజీఎం రాజిరెడ్డి, తెలంగాణ టుడే ఏడీవీటీ మేనేజర్ చరణ్ ఆనంద్

సిటీబ్యూరో, అక్టోబర్ 10 (నమస్తే తెలంగాణ)/హిమాయత్‌నగర్ : వినియోగదారుల కోసం పండుగ ముందే పసందైన దసరా బొనాంజా వేడుకలను తీసుకొచ్చింది. ఇప్పుడు గ్రేటర్‌లోని కస్టమర్‌లు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న వార్షిక ఈవెంట్‌గా మారింది. ది చైన్నయ్ షాపింగ్ మాల్, కేఎల్ఎం ఫ్యాషన్ మాల్, ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్, సీఎంఆర్, బిగ్‌సీ, కేఫ్ నిలోఫర్, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంకు, నిస్సాన్, మహావీర్ స్కోడా,హోప్, టీ న్యూస్, కున్ హ్యుండాయ్, సుధాకర్ పైప్స్ తదితర వంటి సంస్థల భాగస్వామ్యంతో నమస్తే తెలంగాణ – తెలంగాణ టుడే ఆధ్వర్యంలో దసరా బొనాంజా వేడుకలు నిర్వహిస్తున్నది.ఇందులో భాగంగా మొదటి రోజు మంగళవారం హిమాయత్‌నగర్‌లోని లక్ష్మి నిస్సాన్ షోరూంలో లక్కీ డ్రా తీసి ఐదుగురు విజేతలను ఎంపిక చేశారు. పలువురు వినియోగదారుల సమక్షంలో ఏపీ, తెలంగాణ నిస్సాన్ ఏరియా సేల్స్ మేనేజర్ అశోక్ కుమార్ రెడ్డి, సేల్స్‌మెన్ రమేశ్ రెడ్డి, నమస్తే తెలంగాణ అడ్వర్‌టైజ్‌మెంట్ ఏజీఎం రాజిరెడ్డి, తెలంగాణ టుడే ఏడీవీటీ మేనేజర్ చరణ్ ఆనంద్ లక్కీ డ్రా తీశారు.

విజేతల వివరాలు..

మొదటి బహుమతి సీఎంఆర్ షాపింగ్ మాల్‌లో వస్త్రాలు కోనుగోలు చేసిన ఎం.నరేందర్, రెండో బహుమతి కేఎల్ఎం షాపింగ్ మాల్‌లో వస్త్రాలు కోనుగోలు చేసిన శ్రీనివాస్, మూడో బహుమతి నిలోఫర్ కేఫ్ కస్టమర్ కవిత, టీసీఎస్ఎంలో వస్త్రాలు కోనుగోలు చేసిన ఆజాదికి నాల్గో బహుమతి, లక్ష్మి నిస్సాన్ షోరూంలో కారు కోనుగోలు చేసిన రాజు ఐదో బహుమతులను గెలుచుకున్నారు.

భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉంది

నమస్తే తెలంగాణ–తెలంగాణ టుడే నిర్వహించే దసరా బొనాంజా ఉత్సవాల్లో మేము భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉంది. దసరా సందర్భంగా వినియోగదారులకు ఆనందాన్ని అందించేందుకు ఈ లక్కీ డ్రా నిర్వహించడం సంతోషకరం. మొదటి లక్కీడ్రాలో విజేతలుగా నిలిచిన వారికి అభినందనలు. ఈ దసరా బొనాంజాతో నిస్సాన్ షోరూమ్‌కు మంచి ఆదరణ పెరిగింది. నగర వాసులకు బొనాంజాతో మంచి బహుమతులు వస్తున్నందున కొనుగోలుపై ఆసక్తి కనబరుస్తున్నారు.

- రమేశ్ రెడ్డి, లక్ష్మి నిస్సాన్ షోరూం సేల్స్‌మెన్

చాలా సంతోషంగా ఉంది

నమస్తే తెలంగాణ – తెలంగాణ టుడే ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా బోనాంజాలో మొదటి బహుమతి గెలుచుకోవడం చాలా సంతోషంగా ఉంది. సీఎంఆర్ షాపింగ్ మాల్‌లో వస్త్రాలు కోనుగోలు చేశాక అక్కడి సిబ్బంది కూపన్ ఇచ్చారు. కూపన్‌లో నా వివరాలు నింపి అక్కడ ఏర్పాటు చేసిన బాక్స్‌లో వేశా. లక్కీ డ్రాలో మొదటి బహుమతి గెలుచుకున్నట్లు నమస్తే తెలంగాణ ప్రతినిధులు ఫోన్ చేసి చెప్పడంతో ఆనందంగా ఉంది. నమస్తే తెలంగాణ దినపత్రిక యాజమాన్యం దసరా బొనాంజా నిర్వహించి బహుమతులు ఇచ్చినందుకు కృతజ్ఞతలు.

- ఎం.నరేందర్, మొదటి బహుమతి విజేత

బొనాంజాను సద్వినియోగం చేసుకోవాలి

ప్రతి ఏడాది నగరంలో ఎంపిక చేసిన ఔట్‌లెట్‌లలో కొనుగోలుదారుల కోసం నమస్తే తెలంగాణ – తెలంగాణ టుడే ఆధ్వర్యంలో దసరా బొనాంజా ఉత్సవాలు నిర్వహిస్తున్నాం. హిమాయత్‌నగర్‌లోని లక్ష్మి నిస్సాన్ షోరూంలో మొదటి డ్రా తీశాం. ఈ నెల 18వ తేదీ వరకు బొనాంజా కార్యక్రమం కొనసాగుతుంది. రకరకాలుగా షాపింగ్ చేసిన ఐదుగురు వినియోగదారులను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి, విజేతల వివరాలను నమస్తే తెలంగాణ– తెలంగాణ టుడే దిన పత్రికలలో ప్రచురించి వారికి తెలియజేస్తాం. ఆయా సంస్థల నుంచి కస్టమర్లకు నచ్చిన వస్తువులు కొనుగోలు చేసిన వారు అక్కడ అందజేసే కూపన్‌ను నింపి డ్రా బాక్స్‌లో వేయాలి. నమస్తే తెలంగాణ– తెలంగాణ టుడే దిన పత్రికలను పాఠకులు మరింత ఆదరించాలి. దసరా బొనాంజా కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది.

- రాజిరెడ్డి, అడ్వర్‌టైజ్‌మెంట్ ఏజీఎం

విలువలను కాపాడుకోవాలి

హరే కృష్ణ మూవ్‌మెంట్ హైదరాబాద్ అధ్యక్షుడు సత్యగౌర చంద్రదాస

సిటీబ్యూరో, అక్టోబర్ 10 (నమస్తే తెలంగాణ): భారతీయ సంస్కృతి–విలువలను కాపాడుకునేందుకు ఐక్య విద్య కార్యక్రమం దోహదపడుతుందని హరేకృష్ణ మూవ్‌మెంట్ హైదరాబాద్ అధ్యక్షుడు సత్యగౌర చంద్రదాస అన్నారు. హరేకృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐక్య విద్య బృందం... నిరుపేద విద్యార్థుల సంక్షేమాన్ని ఉద్దేశించిన షార్ట్ ఫిల్మ్‌ను బంజారాహిల్స్‌లోని హరే కృష్ణ గోల్డెన్ టెంపుల్‌లో పలువురు సినీ ప్రముఖుల సమక్షంలో సత్యగౌర చంద్రదాస విడుదల చేశారు. ఈ లఘు చిత్రానికి సాయిగిరీశ్ కృష్ణ దర్శకత్వం వహించారు. ఐక్య విద్య ప్రోగ్రాం నిర్వహిస్తున్న సహదేవ సాకదాస మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం కింద పేద పిల్లలకు ఉచిత డిన్నర్, ట్యూషన్, భారతీయ విలువలు, యోగా, లైఫ్ స్కిల్స్ అందిస్తున్నట్లు తెలిపారు. అహోబిలం, భద్రాచలం, అంతర్వేది, హైదరాబాద్‌తో కలుపుకొని 5జోన్లలో 70 కేంద్రాల ద్వారా 1600 మంది పేద పిల్లలకు నిర్విరామంగా సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. 1 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న పిల్లలకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఇది ఆశాజ్యోతిగా నిలుస్తుందన్నారు. సర్కారు నౌకరి సినిమా దర్శకుడు శేఖర్ గంగనమోని, సంగీత దర్శకుడు కార్తిక్ కొడకండ్ల, సీఎస్ఐ సనాతన్ దర్శకుడు శివ శంకర్ దేవ్, ఆర్ట్ డైరెక్టర్ శ్రీరమణ వంక ఈ ఉద్యమానికి అభినందనలు తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్

లక్ష మెజార్టీతో గెలిపిద్దాం

ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్

మల్కాజిగిరి, అక్టోబర్ 10: మల్కాజిగిరిలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని లక్ష మెజారిటీతో గెలిపించి సీఎం కేసీఆర్‌కు బహుమతిగా ఇస్తామని ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ అన్నారు. బీఆర్ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆయన తెలిపారు. మంగళవారం మౌలాలిలో వివిధ పార్టీల నాయకులకు ఆయన కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నందికంటి శ్రీధర్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్‌లో బీసీలకు గుర్తింపు లేదన్నారు. కాంగ్రెస్‌లో పనిచేసిన నాయకులను బీఆర్ఎస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కామకృష్ణ, భిక్షపతి, వెంకటేశ్, వంశీముదిరాజ్, కిరణ్, నాగరాజుగౌడ్, అన్నమ్మ పాల్గొన్నారు.